నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శుక్రవారం | 26 జులై 2024 | పేజీలు 8

డిసెంబర్ నెలాఖరుకు.. టిడ్కో గృహాలకు

## వసతులు పూర్తి చేసేలా చర్యలు



- కేంద్రం అనుమతించిన వేలాది ఇళ్లను గత ప్రభుత్వం నిలిపివేసింది
- ప్రతి మహిళ కుటుంబంతో ఆనందంగా ఉండేలా ఇళ్ల నిర్మాణం
- మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ నారాయణ

వివరాలు 2లో



- 8845 గృహాలకు గాను 945 మాత్రమే పూర్తి
- సక్రమంగా అందని బిల్లులు
- చాలని ప్రభుత్వ నిధులు

ముందుకు సాగని..

# గృహ నిర్మాణాలు

వరదల సమయంలో పునాదులు దెబ్బతిన్న దృశ్యం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :**

ఆత్మకూరు డివిజన్‌లో గృహ నిర్మాణం పరిశీలిస్తుంటే రెండేళ్ళుగా సాగుతున్నా పురోగతి అత్యంత నిరాశాజనకంగా ఉంది. తొలుత పట్టణం లోనే గృహాలు మంజూరు చేయడం, లేఅవుట్లను నాలుగుకిలోమీటర్లలోని నెల్లూరుపాళెం, 7కిలోమీటర్ల లోని పమిడిపాడు వద్ద ఏర్పాటు చేయడం, గ్రామీణా నికి తొలుత గృహ నిర్మాణం లేకపోగా ఏడాదిక్రితం నుడా ద్వారా మంజూరు చేయడం, అన్నింటికన్నా ప్రభుత్వమే నిర్మిస్తుందని చెప్పినా కేవలం 1.8లక్షల రూపాయలిచ్చేలా, లబ్దిదారులే నిర్మించుకునేలా నిర్ణయించడం, అనంతరం అనధికారికంగా కాంట్రా క్టర్లను ఏర్పాటు చేసి వారి ద్వారా నిర్మిస్తుండగా అవి నాశిరకంగా ఉన్నాయని, వరదల సమయంలో కొన్ని దెబ్బతిన్నాయని లబ్దిదారులు వాపోవడం వెరసి గృహనిర్మాణం అత్యంత మందకొడిగా సాగుతుండగా ఎలక్షన్‌కోడ్ అమలులోకి వచ్చినందున ఇప్పటివరకు నిర్మించని వారు కోడ్ పూర్తయ్యేవరకు ప్రారంభించ రాదన్న ఆంక్షలుండడంతో గృహనిర్మాణం నిరాశా జనకంగా ఉండేది. గత ప్రభుత్వం గృహనిర్మాణాన్ని అత్యంత నిర్లక్ష్యం చేసిందన్న అభిప్రాయం సర్వత్రా ఉంది. ప్రభుత్వం ఇచ్చే 1.8లక్షల రూపాయలతో ఇల్లు నిర్మించుకోవడం సాధ్యంకాదని అనేకమంది ఇల్లు నిర్మించుకునేందుకు ముందుకారావడం లేదు. అప్పటికీ మెప్మా, వైకెపి ద్వారా 20 వేల రూపాయల, 30 వేల రూపాయల రుణాలిప్పిస్తామని ఆ మేరకు సంబంధిత అధికారులు యత్నిస్తుండగా ఆ నిధులు రుణమేకదా అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. పోనీ కాంట్రాక్టర్ల ద్వారా చేయించుకుందామంటే నాణ్యతా లోపం అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. గత ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా శంఖుస్థాపనలు గావించిన ఆత్మకూరుపట్టణ పరిధిలోని లేఅవుట్లలో గృహాల నిర్మాణాలు అత్యంత మందకొడిగా ఉంటూ ముందుకు పెద్దగా సాగడంలేదు. ప్రభుత్వం అందరికీ ఇంటిపట్టాలు, అందునా చదును చేసి రోడ్లు వేసి ఇస్తామని, గృహాలు కూడా నిర్మించి ఇస్తామని పదే పదే చెప్పడం, కోర్టుకేసులతో పట్టాలివ్వడం ఆలస్యం కావడం జరిగింది. ఎట్టకేలకు ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పట్టణానికి ఐదు కిలోమీటర్లలో నెల్లూరుపాళెం సమీపంలోని నెల్లూరు-ముంబాయి రహదారిపై ఉన్న ఆంధ్రా ఇంజనీరింగ్ కాలేజికి వెనుకవైపు కొండకు దిగువన 1202 ప్లాట్లను నాలుగు లేఅవుట్లుగా, వింజమూరు మార్గంలోని పమిడిపాడు వద్ద 723 ప్లాట్లుతో లేఅవుట్లు ఏర్పాటు చేశారు. దాదాపు 2కోట్ల రూపాయల వ్యయంతో లెవలింగ్, గ్రావెల్ రోడ్లు వేశారు. అయినా అక్కడ ఎగుడుదిగుడుగానే ఉంటూ ఇటీవల వర్షాలకు కొంతమేరకు చదును తగ్గింది. వారందరికి ఇళ్ళు అంటూ 1925 అని, 2037 అని ఇళ్ళు మంజూరు చేయడం, కొందరు తమకు ఇళ్ళు వద్దని రాయిం చడంతో తాజాగా 1621 మందికి ఇళ్ళు మంజూర య్యాయి. అయితే ప్రభుత్వమే నిర్మించే పరిస్థితి మారిపోయి ఒక్కో ఇంటికి 1లక్షా 80 వేల రూపా యలు మంజూరు చేసేలా ప్రభుత్వం నిర్ణయించింది. ఎంతో ఆర్భాటంగా -మిగతా 2లో

బాబాయి హత్యపై ఢిల్లీలో ఎందుకు

## ధర్నా చేయలేదు జగన్ ?

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భరత్ కుమార్ యాదవ్**

వైసీపీ ప్రభుత్వంలో మా బాబాయిని ఎవరు చంపారు, ఎందుకు చంపారు.. అని ధర్నా ఎందుకు చేయలేదు ? అని మాజీ సీఎం వైఎస్ జగన్‌ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భరత్ కుమార్ యాదవ్ ప్రశ్నించారు.

వివరాలు 07లో



నీటిగుంటలో గంబుషియా చేపలను

## వదిలిన వైద్య సిబ్బంది



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పట్టణంలోని పలు ప్రాంతాలలో నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బం ది గుర్తించి అందులో గురువారం గంబుషియా చేపలను వదిలారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి శివ కల్పన మాట్లాడుతూ.. నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో లార్వా చేరి దోమల ఉత్పత్తి అవుతాయని, వాటి నివారణకు ఈ చేపలను వదిలినట్లు ఆమె పేర్కొ న్నారు. కార్యక్రమంలో ఆరోగ్య బోధకు లు వెంకటసుబ్బయ్య మలేరియా యూనిట్ అధికారి నౌషాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య నిర్వహణను పర్యవేక్షించిన కమిషనర్ సూర్యతేజ

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ పరిధిలో వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులను కమి షనర్ సూర్య తేజ గురువారం పర్యవేక్షించారు. ముందుగా స్థానిక కుక్కలగుంట వెహికల్ షెడ్‌ను తనిఖీ చేసి చెత్త తరలింపు వాహనాల డ్రైవర్లతో కమిషనర్ సంభాషించారు. వాహనాల రిపేర్లు, చెత్త సేకరణ ఫ్లోరింగ్ పాయింట్లు, ప్రతిరోజూ చెత్త తరలింపు జరిగే ప్రక్రియను వాహనాల డ్రైవర్లను కమిషనర్ అడిగి -మిగతా 2లో

# డిసెంబర్ నెలాఖరుకు.. టిడ్కో గృహాలకు వసతులు పూర్తి చేసేలా చర్యలు

- కేంద్రం అనుమతించిన వేలాది ఇళ్లను గత ప్రభుత్వం నిలిపివేసింది
- ప్రతి మహిళ కుటుంబంతో ఆనందంగా ఉండేలా ఇళ్ల నిర్మాణం
- మంత్రి డాక్టర్ నారాయణ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో టిడ్కో ఇళ్ల నిర్మాణాలతో పాటు మౌళిక వసతుల కల్పన వచ్చే డిసెంబర్ నెలాఖరుకు పూర్తి చేసేలా అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. టిడ్కో గృహాలపై అసెంబ్లీలో టీడీపీ ఎమ్మెల్యేలు పీజీవీఆర్ నాయుడు, వెలగపూడి రామకృష్ణబాబు, తెనాలి శ్రావణ్‌కుమార్, కొలిక పూడి శ్రీనివాసరావు అడిగిన ప్రశ్నలకు మంత్రి నారాయణ సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో 2014-2019 మధ్యకాలంలో నిర్మించిన టిడ్కో గృహాల ప్రాంతాల వారీ వివరాలు, విశాఖ జిల్లాలో పలు ప్రాంతాల్లో టిడ్కో ఇళ్లు, మౌళిక వసతుల కల్పనపై సభ్యులు ప్రశ్నలు అడిగారు. ఆయా ప్రశ్నలకు మంత్రి నారాయణ సమాధానమిచ్చారు. రాష్ట్రంలో 2014 నుంచి 2019 వరకూ నిరుపేదల కోసం టిడ్కో గృహాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్లు తెలిపారు. ప్రతి మహిళ తన కుటుంబంతో ఆనందంగా ఉండే ఇళ్లు కట్టాలని ఎంత ఖర్చయినా పర్వాలేదని సీఎం చెప్పారన్నారు. అమరావతి రాజధాని కోసం దేశ విదేశాలకు వెళ్లినప్పుడు అక్కడ పేదలకు ఇళ్లు ఎలా ఉన్నాయో అధ్యయనం చేసి ఇక్కడ ఇళ్లు కట్టినట్లు మంత్రి తెలిపారు. దీంట్లో భాగంగా టిడ్కో ద్వారా మొత్తం 7 లక్షల 1481 ఇళ్లను నించేందుకు కేంద్రం నుంచి అనుమతి తీసుకున్నట్లు మంత్రి సభకు వెల్లడించారు. వీటిలో 5 లక్షల ఇళ్లకు నాటి టీడీపీ ప్రభుత్వంలో పాలనాపరమైన అనుమతులు జారీ చేసినట్లు మంత్రి చెప్పారు.మొత్తం 5 లక్షల ఇళ్లకు గాను 3 లక్షల 13 వేల 832 ఇళ్లకు టెండర్లు పిలవగా 77 వేల 371 ఇళ్లు పూర్తయినట్లు మంత్రి తెలిపారు. మరొక 89 వేల 671 ఇళ్లు 75 శాతం పూర్తి చేసినట్లు మంత్రి తెలి పారు. మరొక 49 వేల 329 ఇళ్లు 50 శాతం పూర్తి చేసామన్నారు. 2,16,370 ఇళ్లు 2019 ఏడాదిలోపే చాలా వరకూ పూర్తి చేసినట్లు మంత్రి నారాయణ తెలిపారు. అయితే వైసీపీ ప్రభుత్వం 25 శాతం కూడా పూర్తి కాలేదని కారణంతో 52 వేల 192 ఇళ్లను జాబితా నుంచి తొలగించినట్లు మంత్రి తెలిపారు. మొత్తం 104 మున్సిపాల్టీల్లో 2,61,640 ఇళ్లు ప్రారంభించినట్లు మంత్రి నారాయణ చెప్పారు. ఇక విశాఖపట్నం పద్మ నాభనగర్‌లో 864 ఇళ్లకు టెండర్లు పిలిచి పూర్తి చేసామన్నారు మంత్రి.. అచ్చినాయుడు లోవలో 4608 ఇళ్లు కేటాయించగా 3984 ఇళ్లకు టెండర్లు పిలిచి నిర్మాణాలు పూర్తి చేసినట్లు మంత్రి నారాయణ తెలిపారు. ములగాడలో 504 ఇళ్లు కేటాయించగా 336 ఇళ్లు నిర్మాణాలు పూర్తయినట్లు చెప్పారు. కొన్ని చోట్ల ఇళ్ల నిర్మాణం పూర్తయినప్పటికీ మౌళిక వసతుల కల్పన పూర్తి కాకపోవడంతో లబ్ధిదారులకు అందించలేదన్నారు. మొత్తం 3,03,832 ఇళ్లను డిసెంబర్ నెలాఖరులోగా పూర్తి చేయడానికి అన్ని విధాల ప్రయత్నిస్తున్నట్లు మంత్రి పొంగూరు నారాయణ శాసనసభలో వివరించారు.

## పారిశుద్ధ్య నిర్వహణను పర్యవేక్షించిన కమిషనర్

(మొదటి పేజీ తరువాయి)

తెలుసుకున్నారు. పెద్ద మార్కెట్, చేపల మార్కెట్, మటన్ మార్కెట్ తదితర ప్రాంతాలలో విద్యుత్ సమస్యలు, డ్రైను కాలువల సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాత మున్సిపల్ వాటర్‌లోని హెడ్ వాటర్ వర్క్స్ కేంద్రాన్ని పరిశీలించారు. తాగునీటి సరఫరా, నీటి నాణ్యతా పరీక్షల అంశాలను కమిషనర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం సమీపంలోని వీధి కుక్కల శస్త్ర చికిత్సా కేంద్రాన్ని తనిఖీ చేసిన కమిషనర్, వీధి కుక్కల నియంత్రణకై తీసుకుంటున్న చర్యలను వెటర్నరీ వైద్యులు మదన్‌మోహన్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా స్థానిక మాగుంట లే అవుట్ లో వివిధ ప్రాంతాల్లో పర్యటించిన కమిషనర్ స్థానికులతో మాట్లాడారు. మంచినీటి సరఫరా, నాణ్యత, ఇతర సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆరోగ్య అధికారి డాక్టర్ చైతన్య, ఈఈ చంద్రయ్య, డీఈ సురేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఏఈలు, సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.



# ముందుకు సాగని గృహ నిర్మాణాలు

(మొదటి పేజీ తరువాయి)

మూడేళ్ళ క్రితం జగనన్న కాలనీ పేరుతో గృహాల నిర్మాణాలకు శంఖుస్థాపన గావించారు. అయితే ప్రభుత్వం ఇచ్చే మొత్తం నగదు చాలదని, తాము నిర్మించుకోలేమని పలువురు తెలుపడంతో కొందరు వైసీపీ నాయకులు విరాళంగా పునాదులకు సాయమందించారు. అయితే ప్రభుత్వం విడతలుగా చెల్లించాల్సిన బిల్లుల మొత్తం లబ్దిదారుల ఖాతాలో పడలేదని పలువురు లబ్దిదారులు మేజర్‌న్యూస్‌కు తెలిపారు. తాజాగా చూస్తే ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో మొత్తం 2030 ఇళ్ళు లేఅవుట్లలో, స్వంత స్థలాలు కలిగిన వారికి మంజూరు కాగా ఇప్పటివరకు పరిశీలిస్తే గృహాల నిర్మాణం అత్యంత మందకొడిగానే కాకుండా ముందుకు సాగని పరిస్థితి కన్పించింది. కాగా 612 గృహాల నిర్మాణాలు పూర్తయ్యాయని, 144 గృహాలు శ్లాబ్‌లెవల్, 236 రూఫ్ లెవల్, 780 బేస్‌మెంట్ లెవల్, 253 బేస్‌మెంట్ లెవల్‌కన్నా తక్కువగా, 5 ప్రారంభించనవిగా ఉన్నాయని హౌసింగ్ అధికారులు పేర్కొన్నారు. అక్కడ మౌళిక వసతులు కల్పించగలరన్న విశ్వాసం లబ్దిదారులకు లేకపోవడం, ప్రభుత్వం ఇచ్చే 1 లక్ష 80 వేల రూపాయలు ఏమాత్రం సరిపోవన్న పరిస్థితితో నిర్మాణాలు ముందుకు సాగడం లేదని 'మేజర్‌న్యూస్'తో మాట్లాడిన లబ్దిదారుల అభిప్రాయాలను బట్టి తెలుస్తోంది. అయితే 1.8 లక్షల రూపాయల బిల్లులు చెల్లించాక పావలా వడ్డీతో 35 వేల రూపాయలు రుణంగా ఇప్పిస్తామని ప్రభుత్వం చెబుతుండగా.. అందుకు బ్యాంకుల్లో సంసిద్ధత రావడం లేదని కూడా తెలుస్తోంది. మరి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అర్బన్ గృహ నిర్మాణం ఎలా ముందుకు సాగుతుందో, పురోగతి ఎలా ఉంటుందో చూడాల్సి ఉంది.

### రూరల్‌లో 50 శాతం మాత్రమే..

డివిజన్ పరిధిలోని ఆత్మకూరు రూరల్ మండలంలో 599 ఇళ్ళు మంజూరు కాగా ఇటీవల పరిశీలిస్తే 60 మాత్రమే పూర్తియి.. 55 ప్రారంభం కాకపోగా, బేస్‌మెంట్ కన్నా తక్కువగా 412 ఉన్నాయి. మిగిలనవి వివిధ దశల్లో ఉన్నాయి. అనంతసాగరం మండలంలో 1027 మంజూరు కాగా, 77 పూర్తయ్యాయి. బేస్‌మెంట్, అంతకన్నా తక్కువగా 822 ఉండగా మిగతావి వివిధ దశల్లో ఉన్నాయి. ఏఎస్‌పేట మండలంలో 1153 మంజూరు కాగా, 48 మాత్రమే పూర్తయ్యాయి. బేస్‌మెంట్, అంతకన్నా తక్కువగా 946 ఉండగా, ప్రారంభం కానివి 64 ఉన్నాయి. చేజర్ల మండలంలో 1011 ఇళ్ళు మంజూరు కాగా, 39 మాత్రమే పూర్తికాగా బేస్‌మెంట్, అంతకన్నా తక్కువగా 847 కాగా, ప్రారంభంకానివి 17, మిగతావి వివిధ దశల్లో ఉన్నాయి. మర్రిపాడు మండలంలో మొత్తం 986 మంజూరు కాగా, 43 మాత్రమే పూర్తయ్యాయి. 121 ప్రారంభం కాకపోగా, మిగతావి వివిధ దశల్లో ఉన్నాయి. సంగం మండలంలో 1072 ఇళ్ళు మంజూరు కాగా, 277 ప్రారంభించ లేదు. 36 మాత్రమే పూర్తయ్యాయి. మిగతావి వివిధ దశల్లో ఉన్నాయి. కలువాయి మండలంలో మొత్తం 966 మంజూరు కాగా, 30 పూర్తయ్యాయి. 83 ప్రారంభించనే లేదు. మిగతా ఇళ్ళు వివిధ దశల్లో ఉన్నాయి. ఐదేళ్ళ నుండి ప్రభుత్వం ఇవిగో స్థలాలు, అవిగో ఇళ్ళు అంటూ.. ఊదరగొడుతుండగా కోర్టు కేసులంటూ మూడేళ్ళు గడిచిపోగా అనంతరం ఇళ్ళ స్థలాలిచ్చారు. వాటి చదును అంటూ కోట్లాది రూపాయలు వ్యయం చేశారు. అనంతరం అర్బన్‌లో మాత్రం ఇళ్ళు రెండేళ్ళ క్రితం మంజూరు చేసిన ప్రభుత్వం.. ఈ డివిజన్ నుడా పరిధిలో చేర్చాక రూరల్‌కు కూడా గృహాలు ఏడాది క్రితం మంజూరు చేశారు. ఐదేళ్ళ ప్రభుత్వ పదవీకాలం పూర్తయి ఎన్నికలు జరుగగా అప్పటి వరకు ఈ డివిజన్‌లో 8844 గృహాలకు గాను 945 మాత్రమే పూర్తి కాగా, ప్రారంభంకానికి 622 ఉన్నాయి. బేస్‌మెంట్, అంతకన్నా తక్కువగా 6035 ఉన్నాయి. ఈ పరిస్థితి చూస్తుంటే పేదలకు గృహనిర్మాణం అని రంకెలేసి చెబుతుండడమే తప్ప ఆచరణలో వాస్తవ విరుద్ధంగా కన్పిస్తోంది. మరి ఎన్నికలు జరిగి నూతన ప్రభుత్వం ఏర్పడడంతో ఈ గృహ నిర్మాణం వేగం పుంజుకుంటుందా.. వేచి చూడాల్సి ఉంది.

## పన్ను వసూళ్ల లక్ష్యాలను పూర్తి చేయండి
### కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ పరిధిలోని ఆస్థి పన్నుల వసూళ్లకై రెవెన్యూశాఖకు నిర్దేశించిన లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని, సచివాలయ అడ్మిన్ కార్యదర్శులకు లక్ష్యాలను నిర్దేశించి పర్యవేక్షించాలని కమిషనర్ సూర్యతేజ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ రెవెన్యూ శాఖ అధికారులతో కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో గురువారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి ఇప్పటివరకు 26 శాతం పన్నుల వసూళ్లు మాత్రమే జరిగాయని గుర్తుచేశారు. రెవెన్యూ అధికారులంతా పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలని, పన్నులు చెల్లించని కమర్షియల్ భవనాలను గుర్తించాలని ఆదేశించారు. నగర వ్యాప్తంగా ప్రతీ భవనాన్ని పన్ను పరిధిలోకి తీసుకురావాలని కమిషనర్ తెలిపారు. పన్ను వసూళ్ళలో సచివాలయ అడ్మిన్ కార్యదర్శులకు లక్ష్యాలను నిర్దేశించాలని సూచించారు. రెవెన్యూ అధికారులంతా కార్పొరేషన్ ఆదాయం పెంచేందుకు కృషి చేయాలన్నారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ అధికారులు సమద్, శ్రీనివాసులు, రాజేశ్వరి, ఆర్‌ఐలు పాల్గొన్నారు.

## మేయర్‌ని కలిసిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మల్లవరపు సూర్యతేజ గురువారం నార్పల సంస్థ మేయర్ పోట్లూరు స్రవంతిని కార్యాలయంలోని మేయర్ చాంబర్లో మర్యాదపూర్వకంగా కమిషనర్ కలిశారు.

## కమిషనర్‌ను కలిసిన డిప్యూటీ మేయర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ నూతనంగా బాధ్యతలు స్వీకరించి సందర్భాన్ని పురస్కరించుకొని నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్‌కుమార్ యాదవ్ గురువారం కమీషనర్‌ను కార్యాలయంలోని తన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. నగరపాలక సంస్థ అభివృద్ధిలో భాగంగా పలు విషయాలు చర్చించుకున్నారు.

## కమిషనర్‌ని కలిసిన వైసీపీ కార్పొరేటర్లు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నూతనంగా నగరపాలక సంస్థ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకుని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ మల్లవరపు సూర్య తేజను గురువారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 13, 14, 16వ డివిజన్ల కార్పొరేటర్లు వేనాటి శ్రీకాంత్ రెడ్డి, కర్తం ప్రతాప్ రెడ్డి, మరియు ఊటుకూరు నాగార్జునలు మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు తమ డివిజన్లోని పలు సమస్యలు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.

## కమిషనర్‌ను కలిసిన డీఎస్పీ శ్రీనివాసులు రెడ్డి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ నూతనంగా బాధ్యతలు స్వీకరించి సందర్భాన్ని పురస్కరించుకొని నగర డీఎస్పీ శ్రీనివాసులు రెడ్డి గురువారం కమీషనర్‌ను కార్యాలయంలోని తన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సీఎం, డీప్యూటీ సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలు బహుకరణ



**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కప్పు ప్రభాకర్ రాజు ముత్తం శెట్టి చెన్నకేశవులు సీతారామపురం సర్పంచ్ కొడవటికంటి భాగ్య కుమారి ఆధ్వర్యంలో సీతారామపురం సచివాలయం కార్యాలయాల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్, ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చిత్రపటాలను బహుకరించారు. ముత్తం శెట్టి చెన్నకేశవులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అఖండ మెజారిటీతో ఎన్డీఏ కూటమి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా సచివాలయ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చిత్రపటాలను బహూకరించడం జరిగిందని తెలిపారు.వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో చేయలేని పనులు కూడా ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో నెలరోజుల్లోనే చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా మెగా డీఎస్సీ ఫైల్ మీద మొదటి సంతకం చేశారని, పెన్షన్ దారులకు వైసీపీ ప్రభుత్వంలో రూ.1000 పెంచడానికి 5 సంవత్సరాలు పట్టితే ఎన్డీఏ ప్రభుత్వంలో ఒకేసారి వేయి రూపాయలు పెంచడం జరిగిందని వారు తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని వారు తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గంలో వలసల నివారణకు శాసనసభ్యులు కాకర్ల సురేష్ నిరంతర కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కప్ప ప్రభాకర్ రాజు, మండల మాజీ ఉపాధ్యక్షులు సోమన బోయిన రాజశేఖర్, నేలటూరి జాషువా, భూమయ్య గారి శ్రీనివాసులు, పిడుగు జయరాములు, బుజ్జి, పెద్ద గౌస్, చంద్ర చారి, దేవర వెంకటేశ్వర్లు, మహాలక్ష్మయ్య, రఘు, శ్రీనివాసులు, రవి తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లే డాక్టర్‌ను ఆపాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** డాక్టర్ల కొరతతో అల్లాడుతున్న ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రస్తుతం డాక్టర్ బదిలీను ఆపాలనిసిపిఎం ఆధ్వర్యంలో వైద్యశాల ఎదుట ఆందోళన కార్యక్రమం చేపట్టారు సందర్భంగా సిపిఎం నాయకులు కాకు. వెంకటయ్య డాక్టర్లను కలసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఎంపీటీసీ కాకు విజయ సిపిఎం మండల కార్యదర్శి ఫర్దిన్ భాష ఆందోళన చేపట్టామన్నారు. వెనుకబడిన మెట్ట ప్రాంతంలో వెంటాడుతున్న డాక్టర్లు కొరత సమస్యను వెంటనే పరిష్కరించాలంటూ నినాదాలతో దద్దరిల్లించి ఇప్పటికే మహిళా డాక్టర్ చిన్న పిల్లల డాక్టర్ మరికొందరు డాక్టర్లు డిప్యూటేషన్ లపై ఇతర ప్రాంతాలకు వెళ్లి మెట్ట ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. పేరుకు 50.పడకలు ఇక్కడ వైద్య సిబంది కొరత ఎన్ని ప్రభుత్వాలు మారిన ఉదయగిరి ఆరోగ్య సామాజిక కేంద్రం దుస్థితి మాత్రం మారలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ సందర్శించడం వెంటనే జిల్లా అధికారులు పరిశీలించడం జరిగిందని వెంటనే ఇక్కడ డాక్టర్లు బయటకు బదిలీ చేయడం బాధాకరంగా విడ్డూరంగా ఉందన్నారు. వెంటనే శాసనసభ్యులు కాకర్ల సురేష్ జిల్లా ఉన్నతాధికారులు స్పందించి బదిలీపై వెళ్తున్న డాక్టర్ ను ఆపి డిప్టేషన్ పై వెళ్లిన వారి డిప్యూటేషన్లు రద్దుచేసి ఉదయగిరి ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. లేకపోతే సిపిఎం రైతు సంఘం ప్రజా సంఘాలతో భారీ ఎత్తున ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీతారాంపురం సిపిఎం మండల కార్యదర్శి కోడె రమణయ్య, నాయకులు నాగరాజు వెంకటేశ్వర్లు నాయబ్ పెంచలయ్య స్థానికులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కావ్య

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో పాత్రికేయుడు బత్తిన మనోహర్ జన్మదిన సందర్భంగా గురువారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తన గృహంలో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి పూల బొకే ఆశీర్వదించారు. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ.. పాత్రికే రంగంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చిన టీవీ 5 మీడియా ఎన్నో సంచలమైన సంఘటనను బహిర్గతం చేసి తన నిజాయితీని నిలబెట్టుకున్న వ్యక్తి మనోహరని తెలిపారు. అలాగే టిడిపి నాయకులు తిరువీధి ప్రసాద్ మాట్లాడుతూ, తనకు అత్యంత సన్నిహితుడు మంచి మనసున్న వ్యక్తి మృదుస్వభావం కలిగిన మనోహర్‌కు జన్మదిన శుభాకాంక్షలు, తెలియజేస్తూ ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకున్నారు. కార్యక్రమంలో చిలకామధు, రాజ్ న్యూస్ జిల్లా ప్రతినిధి పాల్గొన్నారు.



## శానిటేషన్ పనులను పరిశీలించిన ఎంపీడీవో



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని నేలటూరు గ్రామంలో జరుగుతున్న శానిటేషన్ పనులను ఎంపీడీవో బి.ఏశ్వరమ్మ ఈవోపీఆర్డి మల్లికార్జున్‌లు ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. సందర్భంగా గ్రామాల్లో డ్రైనేజీలో పేర్కొన్న వ్యర్థాలను తొలగించి బ్లీచింగ్ చల్లించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. దోమల నివారణకు మురికిగుంటలో నీటిని నిల్వ ఉంచకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇంటి పరిసరాలలో టైర్లు టెంకాయలు చుక్కల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు కార్యక్రమంలో కార్యదర్శి నాగూర్ బీ, సిబ్బంది పాల్గొన్నారు.

## సముద్ర జీవుల జీవనంపై వాతావరణ మార్పు ప్రభావాన్ని తెలియజేయండి : వైసీపీ ఎంపీ బీఎంఆర్



**నెల్లూరు (వైద్యం), మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వంలోని మినిస్ట్రీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎర్త్ సైన్సెస్ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. వాతావరణ మార్పుల కారణంగా పెరుగుతున్న సముద్ర ఉష్ణోగ్రతలు కోరల్ బ్లీచింగ్, పగడాల మరణానికి కారణం అవుతాయని ప్రభుత్వానికి, పర్యావరణ సంస్థలకు తెలుసునని చెప్పారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ సమాధానమిస్తూ వాతావరణ మార్పు, ఇతర ఒత్తిళ్ళ కారణంగా కోరల్ రీఫ్స్ ఒత్తిళ్లకు గురై క్షీణిస్తాయని, కనుక వాటిపై ఆధారపడిన జంతువులకు గణనీయమైన ప్రభావం ఉంటుందని తెలిపారు. మనదేశంలోని కోరల్ రీఫ్స్ ను సంరక్షించడానికి భారత ప్రభుత్వం అనేక చర్యలు తీసుకున్నదని వాటిని వైల్డ్ లైఫ్ రక్షణ చట్టం కింద చేర్చబడ్డాయని తెలిపారు. సంరక్షించబడిన ప్రాంతాలలో అంటే అండమాన్ మరియు నికోబార్ దీవులు, గల్ఫ్ ఆఫ్ మన్నార్, గల్ఫ్ ఆఫ్ కచ్, లక్షద్వీప్, మాల్వాన్ తీరాలను రక్షిత ప్రాంతాలుగా ప్రకటించామని తెలిపారు. వీటికి తోడుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోరల్ రీఫ్ పునరుద్ధరణ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ ఏజెన్సీలు, ప్రభుత్వ సంస్థలు, పరిశోధన సంస్థల మధ్య భాగస్వామ్యం ఏర్పడి కోరల్ రీఫ్లను పరిరక్షిస్తున్నాయని మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు.

## ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీడీవో

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పట్టణంలోని బిట్ వన్ ఆధార కేంద్రాన్ని గురువారం ఎంపీడీవో డి.ఈశ్వరమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె ఆధార్ నమోదు ప్రక్రియ రిజిస్ట్రేషన్ లను పరిశీలించారు. ఈ ప్రత్యేక ఆధార్ కేంద్రం ఈనెల 27వ తేదీ వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి మల్లికార్జున తదితరులు కలరు.



### నెల్లూరు అపోలోలో మెదడులో రక్త స్రావానికి

# ఎండోస్కోపీ శస్త్ర చికిత్స విజయవంతం

- తొలిసారి సక్సెస్ చేసిన ప్రముఖ న్యూరో సర్జన్ డా.వెంకట్‌ను అభినందించిన అపోలో వైద్య బృందం
- అపోలో వైద్య బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు




**నెల్లూరు వైద్యం, మేజర్‌న్యూస్‌ :** నెల్లూరులోని ప్రముఖ అపోలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో మెదడులో రక్త స్రావానికి ఎండోస్కోపీ పద్ధతి ద్వారా శస్త్ర చికిత్సను ఆస్పత్రి స్పెషలిస్ట్ వైద్యులు పూర్తిస్థాయిలో విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నెల్లూరులోని అపోలో ఆసుపత్రిలో ప్రముఖ న్యూరో సర్జన్ డా.వెంకట్ బృందం గురువారం విలేఖరుల సమావేశంను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ వెంకట్ మాట్లాడుతూ నెల్లూరు అపోలో సూపర్ స్పెషలిటీ హాస్పిటల్లో 78 ఏళ్ళ వ్యక్తి మెదడులో రక్త స్రావానికి గురై వారం క్రితం అపోలో హాస్పిటల్‌లో చేరారు. స్కాన్ పరిశీలించిన డాక్టర్లు అరుదైన ఆర్టరీవనోస్ మాలీఫార్మాషన్ అనే జబ్బు వల్ల మెదడులో రక్త స్రావం అయినట్లు గుర్తించారు. సాధారణంగా ఇలాంటి కేసులకు పెద్ద ఆపరేషన్ చేసి చికిత్స చేయవలసి ఉంటుంది. కానీ, పేషెంట్ వయస్సు 78 ఏళ్ళు కావడంతో పెద్ద ఆపరేషన్ చాలా క్లిష్టమైనది అవుతుంది, ప్రాణాపాయం కూడా ఉంటుంది. దీనిని పరిశీలించిన వైద్యులు ఎండోస్కోపీ ద్వారా నూతన పద్ధతిలో రక్త స్రావాన్ని తొలగించి ఆర్టరీవనోస్ మాలీఫార్మాషన్ ని నయం చేశారు. పెద్ద ఆపరేషన్ చేసినట్లయితే పేషెంట్ ఒక వారంగాని వెంటిలేటర్లో ఆ తర్వాత ఐసీయూలో ఉండవలసి వచ్చేది. కానీ, ఎండోస్కోపీ పద్ధతి ద్వారా చేసే చికిత్సకి పేషెంట్ ఒక మూడు రోజులలోనే డిశ్చార్జ్ అయ్యి కోలుకున్నాడు. ఈ సమావేశంలో ఆసుపత్రి మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ శ్రీరామ్ సతీష్, అపోలో ఆసుపత్రి న్యూరో సర్జన్ డాక్టర్ వెంకట్, అనాస్థిషియా విభాగాధిపతి డాక్టర్ రాజామోహన్ రెడ్డి తదితరులతో పాటు ఆసుపత్రి యూనిట్ హెడ్ బాలరాజు, వైద్యులు పాల్గొన్నారు.

# ఆత్మకూరుకులో ప్రధానరహదారికి కళ ఎన్నటికో..

- అన్నీఉన్నా.. అల్లుడినోట్లో శనిచందం
- అటు వక్ఫ్, ఇటు ఎండోమెంట్





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్‌ :** ఆత్మకూరు అనాదిగా పట్టణం నాడు తాలూకా, సమితి, నియోజకవర్గ కేంద్రం. నేడు మున్సిపాలిటీ, రెవిన్యూ డివిజన్.. మెయిన్‌రోడ్డు విశాలంగా విస్తరించారు.. మంచి భవనాలు నిర్మించారు.. మంచి విద్యా, వైద్య సదుపాయాలు సమకూర్చి ఆకర్షణీయంగా భవనాలు నిర్మించారు.. నాగరికత మారింది.. వ్యాపారసంస్థలు ఆధునీకరిస్తున్నారు. మెయిన్ రోడ్డు మధ్యలో డివైడర్లు.. సెంట్రల్‌లైటింగ్.. అన్ని శాఖల కార్యాలయాలు, జిల్లా ప్రభుత్వ వైద్యశాల.. అయితే అన్నీ ఉన్నా అల్లుడినోట్లో శనిచందంగా ఎక్కడ చూసినా పట్టణ శోభ సంతరించుకోలేదు. మెయిన్‌రోడ్డుకు ఇరువైపులా వక్ఫ్‌స్థలాలు, ఎండోమెంట్ స్థలాలు కావడంతో దుకాణాలను ఆకర్షణీయంగా, షోరూమ్‌లుగా ఏర్పాటు చేసే పరిస్తితి లేదు. డ్రైనేజి వ్యవస్థ సక్రమంగా లేదు. పంటకాలువలు పూడిపోయి మురుగుకాలువల్లాగా దర్శనమిస్తుంటాయి. రోడ్ల మీద పందులు, గోవులు, మేకలు, కుక్కలు సంచరిస్తుంటాయి. నివాసాల మధ్య కోతుల బెడద తీవ్రంగా ఉంది. పట్టణమధ్యలో ఒక తిప్ప, ఆ తిప్పపైనే పలు కార్యాలయాలు, అక్కడే నివాస గృహాలు, పట్టణాన్ని వెలుపలనుండి చూస్తే ఆకర్షణీయంగా, రాత్రివేళ లైటింగ్ శోభాయమానం కన్పిస్తుంటుంది. లోపలికి వస్తే ఆ తిప్ప బాగుండదు, పట్టణ మెయిన్‌రోడ్డు పట్టణశోభ సంతరించుకున్నట్లుగా కానరాదు. మార్కెట్లు నిర్మించినా ఇంకా వ్యాపారాలు అక్కడక్కడా దర్శనమిస్తుంటాయి. మాంసం దుకాణాలన్న మెయిన్‌రోడ్డుపై దుర్గంధభరితంగా ఉంటుంది. కాలువల్లో పందులు దొర్లాడుతూ రొచ్చురొచ్చుగా చేస్తుంటయి. గోమాతలు నడిరోడ్డుపై ఉంటాయి. పసిపిల్లలను తరుముతుంటాయి. పెన్నానదిపై 67కోట్ల రూపాయలతో ఆత్మకూరుకు అనుసంధానంగా పెద్ద వంతెన నిర్మించారు. గతంలో ఇక్కడ ఎమ్మెల్యేగా, రాష్ట్ర ఆర్థికశాఖామంత్రిగా ఉన్న సమయంలో వేలాదికోట్ల రూపాయలు నిధులు సాధించి రోడ్లు, వంతెనలు, విద్యా,వైద్యసంస్థలు, వాటికి భవనాలు తదితరాలను సాధించారు. 25నెలల క్రితం అప్పటి రాష్ట్ర మంత్రి మేకపాటి గౌతంరెడ్డి ఆత్మకూరు చెరువువద్ద ఒక పార్కు, ట్యాంక్‌బండ్ తదితరాలకు శ్రీకారం చుట్టారు.అయితే ఆయన గత ఫిబ్రవరిలో హఠాన్మరణం పొందడంతో ఆ ప్రతిపాదనలు కార్యరూపందాల్చే పరిస్థితి కానరావడం లేదు. మిగతా నగరాల్లాగా మెయిన్‌రోడ్డుపై షోరూమ్‌లు, హోటళ్ళు తదితరాలుంటేనే ఆకర్షణీయంగా ఉంటుంది. కానీ వక్ఫ్, ఎండోమెంట్ స్థలాల వలన ఆత్మకూరులో అలాంటి పరిస్థితి లేదు. కొన్ని చిన్న పట్టణాల్లో కూడా దుకాణాలు చూసి అందులో వస్తువులపట్ల పలువురు ఆకర్షితులవుతుంటారు. కానీ ఆత్మకూరులో మెయిన్‌రోడ్డుపై అలాంటి దుకాణాలుండకపోగా ఫోన్‌ల దుకాణాలు చిన్నపాటి బంకుల్లాగా ఉంటుంటాయి. టిఫిన్‌కు హోటళ్ళు కాకుండా తోపుడుబండ్ల వ్యాపారం సాగిస్తుంటారు. నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించి వక్ఫ్,ఎండోమెంటు స్థలాలు కొంతమేరకు దుకాణాల ఏర్పాటుకు ఇచ్చేలా యత్నిస్తే కొంతమేరకు పట్టణశోభ సంతరించుకుంటుందని, అదీగాక పట్టణం పరిసరాల్లో అనేక మంది వ్యాపారులు, ఉద్యోగులు పంటపొలాలను కొనుగోలు చేసి భవనాలు అధునాతనంగా నిర్మించుకున్నారు. ఆ భవనాల మధ్య రోడ్లు, డ్రైనేజి చూస్తే దయనీయంగా ఉంటుంది.

ఆ భవనాల మధ్య రోడ్లు, సైడుకాలువలు నిర్మించేందుకు సత్వర చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పట్టణంలో డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉంది. ఇతర ప్రాంతాల వారికి ఇది పట్టణంగా కన్పిస్తుందని పలువురి అభిప్రాయంగా ఉంది. ఇతర ప్రాంతాల వారు ఆత్మకూరు పట్టణంనే తలపించడం లేదన్న వ్యాఖ్యలు తప్పుతాయి. ఆత్మకూరు అభివృద్ధిప్రధాతగా పేరుగాంచి గతంలో ప్రగతిని పరుగులు తీయించిన ఆనం రామనారాయణరెడ్డి ప్రస్తుతం రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రిగా ఉంటూ ఆత్మకూరుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయన దృష్టి సారిస్తే ఆత్మకూరుకు పట్టణశోభ తథ్యమని సర్వత్రా భావిస్తున్నారు. మరి అలాంటి ప్రయత్నాలు జరుగుతాయేమో చూడాల్సి ఉంది.

## పంచాయితీ అభివృద్ధికి సహకరించండి : ఎంపీడీఓ



**అనంతసాగరం, మేజర్‌న్యూస్‌ :** పంచాయితీల, గ్రామాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఎంపీడీవో తాజ్ మస్తూరు అన్నారు. పంచాయితీ అభివృద్ధి పనులపై సమీక్ష, భవిష్యత్తు కార్యక్రమాల నిర్వహణపై చర్చ గ్రామసభల ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమాలను సమగ్రంగా నిర్వహించాలని పంచాయతీ అధికారులకు ఆయన సూచించారు. పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని, గ్రామాల్లో కనీస వసతులు ఏర్పాటు చేయాలని, మరుగుదొడ్లు నిర్మాణం ప్రతి ఇంటికి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మండల పరిషత్ విస్తరణ అధికారి డి.రమేష్, స్వచ్ఛభారత్ ఎంఆర్పి శివారెడ్డి, సర్పంచులు లక్ష్మీదేవి, నరసింహారాజు, కత్తి పెంచలయ్య, పంచాయతీ కార్యదర్శులు తిరుపతయ్య, ప్రతాప్, అంగన్వాడి సూపర్వైజర్ శారద, ఆరోగ్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో నైపుణ్యాలు పెంపొందాలి



**అనంతసాగరం, మేజర్‌న్యూస్‌ :** విద్యార్థులలో పాఠ్యాంశ సంబంధిత నైపుణ్యాలు పెంపొందేల కార్యక్రమాలు నిర్వహించాలని ఎంఈఓ-2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి సూచించారు. మండలంలోని యాకర్లపాడు, చాపురాళ్లపల్లి గ్రామాలలో ఎంఈఓ సందర్శించారు. విద్యాప్రవేష్, వర్క్ బుక్స్ పరిశీలన, గణిత సామర్ధ్యాలపై పరిశీలన చేశారు. విద్యార్థులలో మూర్త ఆలోచనలు నుంచి అమూర్త ఆలోచనలు సాగించేలా వివిధ అభ్యాసాలను విద్యార్థులకు ఇవ్వాలని ఎంఈఓ ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజన ఏర్పాట్లు రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.

## నూతన కమిషనర్ సూర్య తేజకి శుభాకాంక్షలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్‌ :** 14వ డివిజన్ కార్పొరేటర్ కర్తం ప్రతాప్ రెడ్డి, నెల్లూరు నగరపాలక సంస్థ నూతన కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన మల్లవరపు సూర్య తేజని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. 16వ డివిజన్ కార్పొరేటర్ వేనాటి శ్రీకాంత్ రెడ్డి, 13వ డివిజన్ కార్పొరేటర్ నాగార్జున నూతన కమిషనర్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం నూతనంగా నియమితులైన హెల్త్ ఆఫీసర్ చైతన్యకి శుభాకాంక్షలు తెలియజేశారు కర్తం ప్రతాపరెడ్డి, ఇతర కార్పొరేటర్లు. ఈ సందర్భంగా కర్తం మాట్లాడుతూ.. డివిజన్లోని పలు సమస్యలు నూతన కమిషనర్ దృష్టికి తీసుకు రావడం జరిగిందని, మల్లవరపు సూర్య తేజ గారి నేతృత్వంలో నెల్లూరు నగరపాలక సంస్థ అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నామని తెలియ జేశారు.

# పూర్వ విద్యార్థుల సహాయంతో పాఠశాల అభివృద్ధి



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** వారంతా ఆ పాఠశాలలో 1972-73వ సంవత్సరం పదో తరగతి చదువుకున్నారని వారి సహకారంతో విడవలూరులోని జిల్లా పరిషత్ పాఠశాల అభివృద్ధి చెందిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు అన్నారు. మండల కేంద్రమైన విడవలూరులోని జడ్పీ పాఠశాలలో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ పాఠశాలలో 1972-73 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులంతా కలిసి పాఠశాలను అభివృద్ధి చేశారని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన సైకిల్ స్టాండ్‌ను పూర్వ విద్యార్థులైన సోమవరపు జనార్ధన్ రెడ్డి సోమవరపు రవికుమార్ రెడ్డిలు కలసి దాదాపు రెండున్నర లక్షతో నిర్మించారని అలాగే వంకి పెంచలయ్య పాఠశాలకు 50 ఫ్యాన్లను వితరణ చేశారని దీంతోపాటు మిగిలిన విద్యార్థులు అందరూ కలసి పాఠశాలల విద్యార్థులకు అవసరమైన ఫర్నిచర్ ను ఏర్పాటు చేయటం ఆనందంగా ఉందన్నారు. ఇలా పూర్వ విద్యార్థులందరూ కలసి వారు విద్యను అభ్యసించిన పాఠశాలను అభివృద్ధి పరిచేందుకు ముందుకు రావడం సంతోషంగా ఉందని వీరు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొని ఆడారు. అనంతరం పూర్వ విద్యార్థులను ప్రస్తుత పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిని నాగపద్మ. పూర్వ విద్యార్థులు దేవేళ్ళ శ్రీనివాసులు రెడ్డి, వాసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వి చంద్రశేఖరయ్య, ఎం అంకయ్య, ఎస్ శోభన్ బాబు రెడ్డి, ఎం ప్రభాకర్లు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణను పర్యవేక్షించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ పరిధిలో వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులను కమిషనర్ సూర్యతేజ గురువారం పర్యవేక్షించారు. ముందుగా స్థానిక కుక్కలగుంట వెహికల్ షెడ్‌ను తనిఖీ చేసి చెత్త తరలింపు వాహనాల డ్రైవర్లతో కమిషనర్ సంభాషించారు. వాహనాల రిపేర్లు, చెత్త సేకరణ ఫ్లోరింగ్ పాయింట్లు, ప్రతిరోజూ చెత్త తరలింపు జరిగే ప్రక్రియను వాహనాల డ్రైవర్లను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. పెద్ద మార్కెట్,చేపల మార్కెట్, మటన్ మార్కెట్ తదితర ప్రాంతాలలో విద్యుత్ సమస్యలు, డ్రైను కాలువల సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాత మున్సిపల్ వాటర్ లోని హెడ్ వాటర్ వర్క్స్ కేంద్రాన్ని పరిశీలించారు. తాగునీటి సరఫరా, నీటి నాణ్యతా పరీక్షల అంశాలను కమిషనర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం సమీపంలోని వీధి కుక్కల శస్త్ర చికిత్సా కేంద్రాన్ని తనిఖీ చేసిన కమిషనర్, వీధి కుక్కల నియంత్రణకై తీసుకుంటున్న చర్యలను వెటర్నరీ వైద్యులు మదన్ మోహన్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా స్థానిక మాగుంట లే అవుట్ లో వివిధ ప్రాంతాల్లో పర్యటించిన కమిషనర్ స్థానికులతో మాట్లాడారు. మంచినీటి సరఫరా, నాణ్యత, ఇతర సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, ఈ.ఈ చంద్రయ్య, డీఈ సురేష్, శానిటరీ ఇన్స్పెక్టర్‌లు, ఏఈలు, సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా ఇవ్వాలి

**కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఏపీకి ఒరిగిందేమీ లేదు : సీపీఐఎం**



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో గురువారం సీపీఎం పార్టీ కేంద్ర కమిటీ పిలుపుమేరకు కావలి పట్టణం ఏరియా వైద్యశాల దగ్గర సిపిఎం పార్టీ నిరసన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. పుల్లయ్య మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మన రాష్ట్రానికి అన్యాయం జరిగిందని, ఎన్డీఏ ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గతంలో మన రాష్ట్రానికి ఇచ్చిన విభజన హామీలలో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదని ఇప్పుడు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మన రాష్ట్రానికి అన్యాయం జరిగిందని, మన రాష్ట్రానికి ప్రత్యేక హెూదా విభజన హామీల అమలు ఊసే లేదని 15వేల కోట్లు అప్పు ఇచ్చి గొప్పలు చెప్పుకుంటుందని దీనిపై ఎన్డీఏ లో భాగస్వాములైన మన రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్రత్యేక బడ్జెట్ ప్రత్యేక హెూదా విభజన హామీల అమలు తీసుకుని రావడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఇప్పటికైనా మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్రత్యేక బడ్జెట్ తోపాటు కేంద్ర ప్రభుత్వం గతంలో మన రాష్ట్రానికి ఇచ్చిన హామీల అమలు కొరకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి. పెంచలయ్య మాట్లాడుతూ.. గతంలో మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన రాష్ట్రానికి విభజన హామీలు ఎన్నో ఇచ్చారని ఏ ఒక్కటి అమలు కాలేదని ఇప్పుడు ప్రవేశపెట్టిన బడ్జెట్ మన రాష్ట్రానికి ద్రోహం చేసే బడ్జెట్ ల ఉన్నదని ఇచ్చిన హామీలు విశాఖ రైల్వే జోన్ కడప ఉక్కు ప్రత్యేక హెూదా విభజన హామీలు ఏ ఒక్క దానికి కూడా తగిన బడ్జెట్ కేటాయించలేదని ముఖ్యంగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చెయ్యబోమని హామీ ఇవ్వలేదని అంతేకాకుండా రామాయపట్నం పోర్టు మేజర్ పోర్టుగా గుర్తించలేదని పెరిగిన ధరలు తగ్గించేందుకు కృషి చేయలేదని మన రాష్ట్రానికి ఇచ్చిన హామీల పై ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి హామీల అమలుకు కృషి చేయలేదని దీన్ని ప్రజలందరూ వ్యతిరేకించాలని ఇప్పటికైనా మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రయోజనాల కొరకు ప్రత్యేక హెూదా విభజన హామీల అమలు కొరకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని రావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు టి మాల్యాద్రి, పి తిరుపాలు, వై కృష్ణమోహన్, జి మధుసూదన్ రావు, బి. కృష్ణయ్య వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాధాకృష్ణయ్య తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నెల్లూరు పరిధిలో నేషనల్ హైవేపై ఫ్లై ఓవర్లు, వెహికల్ అండర్ పాస్‌లు ఎప్పటికి పూర్తవుతాయి.?

### - లోకసభలో ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి లోక్‌సభలో నెల్లూరు పరిధిలోని జాతీయ రహదారిపై ఏర్పాటు చేయాల్సిన వెహికల్ అండర్‌పాస్‌లు, ఫ్లై ఓవర్లపై ప్రశ్నలు వేశారు. గొలగమూడి జంక్షన్, చింతారెడ్డిపాళెం జంక్షన్, బుజబుజ నెల్లూరు వద్ద రెండు వెహిక్యులర్ అండర్ పాసులు, రెండు ఫ్లైఓవర్ల నిర్మాణానికి 2019లో ఎన్‌హెచ్‌ఏఐ ద్వారా ఏదైనా ప్రతిపాదన ఉందా, ఉంటే దాని వివరాలు తెలియజేయాలన్నారు. అలాగే ఎన్‌హెచ్‌ఏఐ సర్వే పూర్తి చేయడంలో జాప్యానికి గల కారణాలు, సర్వేలు పూర్తయ్యే సమయం, ఎన్‌హెచ్‌ఏఐ డీపీఆర్‌ఓ ప్రారంభించే సమయం, పూర్తయ్యే తేదీలను తెలపాలని కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిగారి ప్రశ్నలకు కేంద్ర రోడ్డు, రవాణా, హైవే శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గారు లిఖిత పూర్వకంగా సమాధానమిచ్చారు. గొలగమూడి జంక్షన్ వద్ద వెహిక్యులర్ అండర్ పాస్(వియుపి), నెల్లూరు టి-జంక్షన్ వద్ద ఫ్లైఓవర్, సుందరయ్య కాలనీ జంక్షన్ వద్ద సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. అలాగే చింతారెడ్డిపాళెంలో వీయూపీ నిర్మాణానికి ఎలాంటి ప్రతిపాదన లేదని కేంద్ర మంత్రి వివరించారు.

## విద్యార్థిని దత్తత తీసుకున్న దాత



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన విడవలూరుకు చెందిన మోహన్ శ్రీ అనే ఐదవ తరగతి విద్యార్థినిని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల సోమవరపు జనార్దన్ రెడ్డి అనేవి దాత విద్యార్థిని గురువారం దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత విద్యార్థిని ఐదవ తరగతి చదువుతుందని ఇంటర్మీడియట్ వరకు ఆ విద్యార్థినికి విద్యకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని తాను అందిస్తానని తెలియజేశారు. దీంతో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ దాత జనార్దన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## టీడీపీ కార్యకర్త మల్లేశ్వర రావు మృతి బాధాకరం



**జలదంకి, మేజర్‌న్యూస్ :** అన్నవరం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త నిలం మల్లేశ్వరరావు (40) గురువారం గుండె పోటుతో మృతిచెందారు. ఈ సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గ టిడిపి రైతు అధ్యక్షులు పూనూరు భాస్కర్ రెడ్డి మల్లేశ్వరరావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మల్లేశ్వరరావు మృతి బాధాకరమని తెలిపారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిల విజయం కోసం కృషి చేశారని ఆయన తెలిపారు. టిడిపి పార్టీ తరఫున ఆయన కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం మృతుడు కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు.

# అపరాధ రుసుం లేకుండా పొగాకు అమ్మకాలు

**వేలం నిర్వహణ అధికారి రాజశేఖర్**



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** 2023-24 పంటకాలనికి గత సంవత్సరం ఇచ్చినట్లు రైతులు పండించిన అదనపు పొగాకును ఎటువంటి అపరాధ రుసుము లేకుండ అమ్ముకొనుటకు పొగాకు బోర్డు పొగాకు రైతులకు అనుమతిని ఇచ్చిందని డిసిపల్లి పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అపరాధ రుసుం లేకుండా అనుమతి ఇవ్వటం వలన ప్రతి పొగాకు రైతుకి చాల లాభం చేకూరుతుందని తెలియచేశారు. రైతులు వద్ద ఉన్న అదనపు పొగాకు వివరములు పొగాకు బోర్డు ను సంప్రదించి దరఖాస్తు చేసుకోవలసిందిగా తెలియజేశారు. ప్రపంచ దేశాలలో పొగాకు పంట తగ్గటం వలన భారతదేశ పొగాకుకు మంచి డిమాండ్ వచ్చినదని కానీ ప్రతి సంవత్సరం ఇదే పరిస్థితి ఉండదని కావున రైతులు పొగాకు బోర్డు అనుమతి ఇచ్చినంత వరకు మాత్రమే పొగాకు పండిచాలని తెలిపారు. 2024-25 పంట కాలానికి ఎరువులు కావాల్సిన పొగాకు రైతులు పొగాకు బోర్డులో ఇండెంట్ ఇవ్వవలసిందిగా కోరారు. వచ్చే పంట కాలానికి సీటీఆర్ఐ, కందుకూరు నందు పొగాకు విత్తనాలు ఇస్తున్నారని, పొగాకు బోర్డు పొగాకు రైతుల సంక్షేమానికి కావాల్సిన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలియచేశారు. అలాగే పొగాకు బోర్డు అనుమతి లేకుండా అనధికార బారన్లు నిర్మిస్తే వారిపైన పొగాకు బోర్డు చట్టప్రకారం చర్యలు తీసుకుంటుందని తెలియచేశారు.

# విజేతలైన విద్యార్థులకు బహుమతీప్రధానం



సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ డీఈఓ గోపాల్



గోపాల్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పేరారెడ్డిపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో వివిద పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు గురువారం ఆత్మకూరు ఉపవిద్యాశాఖాధికారి కె.గోపాల్ చేతులమీదుగా బహుమతీప్రధానం గావించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోమవరపు భాస్కరరెడ్డి ఆధ్వర్యంలో శిక్షాసప్తాహ్ కార్యక్రమంలో భాగంగా 4వరైజు గురువారం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ తదితర పోటీలు నిర్వహించారు. విజేలకు డిప్యూటీ డీఈఓ గోపల్ బహుమతులందజేశారు. శిక్షాసప్తాహ్ కార్యక్రమ లక్ష్యాలను ఆయన వివరించారు. భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వం, సాంస్కృతిక కళలు తదితర అంశాలను గురించి ఆయన వివచించారు. అనంతరం ఉపవిద్యాశాఖాధికారి గోపాల్‌ను ప్రధానోపాధ్యాయుడు సోమవరపు భాస్కరరెడ్డి ఆధ్వర్యంలో పూలమాల,శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పార్లపల్లి నాగరాజారావు, రొట్టె వెంకటేశ్వర్లు, పెళ్ళూరు ప్రసాద్, దేవరాలమాల్యాద్రి, సుమతి, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు, రమణబాబు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లింగనిర్ధారణ, బాల్యవివాహాలు చట్టరీత్యానేరం



సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారులు



స్కానింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న దృశ్యం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** లింగనిర్ధారణ చట్టరీత్యానేరమని వైద్యఆరోగ్య శాఖ డివిజనల్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.వి.సుధీర్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం ఆత్మకూరులోని ప్రభుత్వ జిల్లావైద్యశాలలో జిల్లావైద్య, ఆరోగ్యశాఖాధికారి ఆదేశాలమేరకు సబ్‌డివిజనల్ లెవల్ మల్టీమెంబర్ అప్రాప్రియేట్‌అథారిటి, సబ్‌డివిజనల్ లెవల్ అడ్వయిజరీకమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధీర్‌కుమార్ మాట్లాడుతూ.. పిసి అండ్ పిఎన్‌డిటి చట్టం నియమనిబంధనలకు లోబడి స్కానింగ్ కేంద్రాలు పనిచేయాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ లింగనిర్ధారణ పరిక్షలు చేయరాదని, చట్టాన్ని అతిక్రమించిన వారిపై కఠినచర్యలుంటాయని ఆయన హెచ్చరించారు. జిల్లావైద్యశాల సూపరిన్టెంట్ డాక్టర్ శేషారత్నం మాట్లాడుతూ.. బాల్యవివాహాలు నేరమని, ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, బాలికా విద్యను ప్రోత్సహించాలని కోరారు. డియిఎంవో బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ లింగవివక్ష తగదని, ఆడపిల్లలు, మగపిల్లలు సమానమని, లింగ నిష్పత్తి పెంపుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం డాక్టర్ సుధీర్‌కుమార్ బృందం స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈసమావేశంలో హాస్పిటల్ ఆర్ఎంవో డాక్టర్ ఉషాసుందరి, ఊఎస్ఐ జె.వెంకటయ్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎం.రత్నమ్మ, ఎన్‌జివో డి.రమణ తదితరులు పాల్గొన్నారు.

# బట్టేపాడులో ప్రత్యేక గ్రామసభ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం బట్టేపాడులో గురువారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాలమేరకు ఈ సభను సర్పంచ్ చెరుకూరు చినచెంచయ్య అధ్యక్షతన నిర్వహించారు. గ్రామానికి సంబంధించిన అన్ని అంశాలను గురించి చర్చించారు. గ్రామాభివృద్ధి, అవసరాలు, సమస్యలు, తాగునీరు, పారిశుధ్యం, జలజీవన్‌మిషన్, వీధిదీపాలు తదితర అంశాలనుగురించి చర్చించారు. అన్ని అంశాలపై నివేదికలు, అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సిబ్బందికి సూచిస్తూ తీర్మానం చేశారు. మండల బిజెపి అధ్యక్షుడు వాసిపల్లి సుధాకర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. అవసరమైన ప్రతిపాదనలు తయారుచేస్తే వాటిని స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్ళి నిధులు మంజూరుచేయించి సమస్యలు, అవసరాలు తీరుస్తామని పేర్కొన్నారు. జలజావన్‌మిషన్, స్వచ్ఛభారత్ మిషన్, పారిశుధ్యం తదితర అంశాలను గురించి కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరశింహులు పలువురు సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షాసప్తాహ్ కార్యక్రమంలో సాంస్కృతిక ప్రదర్శనలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న శిక్షాసప్తాహ్ కార్యక్రమాన్ని సోమవారం ఆత్మకూరు లోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో డిప్యూటీ డీఈఓ గోపాల్ ప్రారంభించగా నాలుగవరోజైన గురువారం విద్యార్థినీ, విద్యాపర్థులచే సాంస్కృతిక ప్రదర్శలు నిర్వహించారు. సాంప్రదాయ నృత్యాలైన కూచిపూడి, కోలాటం, భజన పాటల నృత్యప్రదర్శలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని అనంతలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు ఏడు రోజులపాటు శిక్షాసప్తాహ్ కార్యక్రమంలో భాగంగా వివిద కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు శ్రద్దాసక్తులతో చదివి నైపుణ్యాలు పొంది ఉజ్వల భవిష్యత్తు పొందాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మెన్ ఒంటేరు మల్లికార్జున, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పన్ను వసూళ్ల లక్ష్యాలను పూర్తి చేయండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ పరిధిలోని ఆస్థి పన్నుల వసూళ్లకై రెవెన్యూశాఖకు నిర్దేశించిన లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని, సచివాలయ అడ్మిన్ కార్యదర్శులకు లక్ష్యాలను నిర్దేశించి పర్యవేక్షించాలని కమిషనర్ సూర్య తేజ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నగర పాలక సంస్థ రెవెన్యూ శాఖ అధికారులతో కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో గురువారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి ఇప్పటివరకు 26 శాతం పన్నుల వసూళ్లు మాత్రమే జరిగాయని గుర్తుచేశారు. రెవెన్యూ అధికారులంతా పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలని, పన్నులు చెల్లించని కమర్షియల్ భవనాలను గుర్తించాలని ఆదేశించారు. నగర వ్యాప్తంగా ప్రతీ భవనాన్ని పన్ను పరిధిలోకి తీసుకురావాలని కమిషనర్ తెలిపారు. పన్ను వసూళ్ళలో సచివాలయ అడ్మిన్ కార్యదర్శులకు లక్ష్యాలను నిర్దేశించాలని సూచించారు. రెవెన్యూ అధికారులంతా కార్పొరేషన్ ఆదాయం పెంచేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ అధికారులు సమద్, శ్రీనివాసులు, రాజేశ్వరి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు పాల్గొన్నారు.

# బాబాయి హత్యపై ఢిల్లీలో ఎందుకు ధర్నా చేయలేదు జగన్ ?

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భరత్ కుమార్ యాదవ్




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో గురువారం ఆ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్సీ సుబ్రహ్మణ్యం కార్ డ్రైవర్‌ని మర్డర్ చేస్తే ఆ రోజు ధర్నా చేశారా? మీ వైసీపీ నాయకుల వల్ల కావలిలో కరుణాకర్ ఆత్మహత్య చేసుకుంటే ఆ రోజు ధర్నా చేశారా ? మీ ప్రభుత్వంలో ఒక ఎంపీని దారుణంగా కొట్టి ఆధారాలు లేకుండా చేసిన ప్రభుత్వం మీది కాదా ! అని ఘాటుగా ప్రశ్నించారు. తాను అనేకసార్లు ధర్నాలు చేస్తే.. నిలదీస్తే, తన పైనే 10 కేసులు పెట్టారని భరత్ కుమార్ యాదవ్ మండిపడ్డారు. అదేవిధంగా 2019లో మీ ప్రభుత్వంలో మా బాబాయిని ఎవరు చంపారు, ఎందుకు చంపారు.. అని ధర్నా ఎందుకు చేయలేదు ? అని నిలదీశారు. రాష్ట్రమంతా, దేశమంతా తెలుసు.. మీ బాబాయిని ఎవరు చంపారని, అటువంటి వారికే మీరు ఎంపీ టికెట్ ఇచ్చారని ఎద్దేవా చేశారు. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణని ఎన్నికల ముందు ఏ విధంగా అరెస్టు చేసి ఇబ్బంది పెట్టారో.. రాష్ట్ర ప్రజలంతా చూశారని, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, ముఖ్యమంత్రి మీద కావచ్చు పవన్ కళ్యాణ్‌ని సైతం వైజాగ్ వస్తే పోలీసులతో ఏవిధంగా నిర్బంధించావో అందరికీ తెలుసన్నారు. రిషికొండలో రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టుకుని ప్రజాధనాన్ని ఎంత దుర్వినియోగం చేశావో, రాష్ట్ర అభివృద్ధిని 20 సంవత్సరాలు వెనక్కి నెట్టావని ప్రజలందరూ గమనించి నీకు గత ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇచ్చిన ఇల్లులు అన్ని మీ కార్యకర్తలకు ఇచ్చుకుని, ఎక్కడ చూసినా ఇసుక, గ్రావెల్, మైనింగ్ అని దోచుకున్నారు. ఈరోజు ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత అధికారులకు స్వేచ్ఛ ఇచ్చి నీతి నిజాయితీగా పాలన చేస్తుంటే, ఎన్డీఏ ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయాలని చూస్తున్నారు. ఈ విధంగా చేస్తే మీకే శిక్ష పడుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, నమామి గంగే కన్వీనర్ మిడతల రమేష్, జిల్లా కార్యదర్శులు చిలుకా ప్రవీణ్ కుమార్, దాసరి ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్బారెడ్డి సోషల్ మీడియా కన్వీనర్ ముని సురేష్ కో కన్వీనర్ పిడుగు లోకేష్, ఇరిగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో పర్యాటకాన్ని ప్రోత్సహించడంపై, రాష్టానికి చేసే ఆర్థిక సహాయం తీసుకుంటున్న చర్యల తెలపండి : వైసీపీ ఎంపీ బీఎంఆర్

**నెల్లూరు (వైద్యం), మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక విధానాన్ని రూపొందించినట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసిందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ శకావత్ చెప్పారు. ఈ మేరకు గురువారం రాజ్యసభలో ఏపీ వైఎస్ఆర్సిపి సభ్యులు డాక్టరు బీద మస్తాన్ రావు యాదవ్ అడిగిన ప్రశ్నకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ శకావత్ సమాధానమిస్తూ పర్యాటక మంత్రిత్వ శాఖ స్వదేశీ దర్శన్ తీర్థయాత్రల పునర్జీవనం, ఆధ్యాత్మిక వారసత్వాన్ని పెంచే జాతీయ మిషన్ (పీఆర్ఏఎస్‌హెచ్ఏడీ) ద్వారా టూరిజం మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం సహాయం చేస్తున్నదని తెలిపారు. పర్యాటక మంత్రిత్వ శాఖ ఇప్పుడు స్వదేశ్ దర్శన్ పథకాన్ని స్వదేశ్ దర్శన్ 2.0గా పునరుద్ధరించినదని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌తో సహా వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుండి ప్రతిపాదనలు స్వీకరించి వివిధ పథకాల కింద ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నామని తెలిపారు. పర్యాటక మంత్రిత్వ శాఖ మంత్రి మాట్లాడుతూ.. దేశీయ ప్రమోషన్, పబ్లిసిటీ పథకం కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తో సహా వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు అడ్మినిస్ట్రేషన్ చేసినందుకు తగిన ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. పర్యాటకాన్ని ప్రోత్సహించే అవకాశం ఉన్న ఉత్సవాలు, పండుగలు, ఇతర కార్యక్రమాలను నిర్వహించడం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో సహా దేశంలోని వివిధ రాష్ట్రాలలో అనేక కార్యక్రమాల్ని చేపట్టామని మంత్రివర్యులు తెలిపారు. వాటిలో ముఖ్యమైన ఉత్సవాలు పండుగలు లపై ప్రచారం, కృష్ణవేణి సంగీత నీరాజనం, అంతర్జాతీయ టూరిజం మార్ట్, భారత్ పర్వ్, యువ టూరిజం క్లబ్, దేఖో అప్న దేశ్, ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ మొదలగు పథకాల ద్వారా రాష్ట్రాలకు పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు భారత ప్రభుత్వం సహాయం అందిస్తుందని కేంద్ర మంత్రి తెలిపారు.

# విద్యార్థులకు మన సాంప్రదాయాలు సంస్కృతి తెలియజేయాలి : ఎంఈఓ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** విద్యార్థులకు చిన్న వయసు నుంచి మనదేశ సాంస్కృతిగా సాంప్రదాయాలు భిన్నత్వంలో ఏకత్వం గురించి చిన్నతనం నుంచి అలవాటు చేయాలని ఎంఈఓ మస్తాన్వలి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని వెంకట్రావుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసి 4రోజు జరుగుతున్న శిక్ష సప్తాహ్ కార్యక్రమాలు, స్కూల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇంప్రూవ్మెంట్ పనులు, విద్యార్థుల పఠన అభ్యసన నైపుణ్యాలను, మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయననేటి శిక్ష సప్తహ్ కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన భిన్నత్వంలో ఏకత్వం, మన దేశ సంస్కృతి అభివృద్ధి, నృత్యాలు, జానపద గేయాలు ప్రదర్శనలు చూస్తూ భిన్నత్వంలో ఏకత్వం అనేది మన దేశ ఔన్నత్యానికి నిదర్శనమని అన్ని మతాలు కులాలు, జాతులు ప్రజలు అందరూ ఒకటేనని, అన్ని మతాల సారాంశం ఒక్కటేనని, ఎన్నో మతాలు జాతులు ప్రజలు మన దేశంలో నివసిస్తున్నప్పటికీ భిన్నత్వంలో ఏకత్వం పాటిస్తూ అందరూ ఒకటిగా ఉండడం మన దేశ గొప్ప లక్షణమని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు వేసిన భిన్నత్వంలో ఏకత్వ ప్రదర్శన, విద్యార్థుల వేషధారణలు, హరిదాసు, ఎరుకుల స్వామి, సరస్వతీ దేవి వేషధారణలు వేసిన చిన్నారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు బలరాం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానంలో లక్ష కుంకుమార్చన

**నెల్లూరు (కల్చరల్), మేజర్‌న్యూస్ :** శ్రావణ మాస మహోత్సవ సందర్భంగా నగరంలోని దర్గామిట్టలో వెలసిన శ్రీ శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానం నందు 5.8.24 నుండి 2.9.24 సోమవారం నుండి సోమవారం వరకు సామూహిక లక్ష కుంకుమార్చన మూడు శుక్రవారంలో జరుగుతుందని దేవస్థానం వ్యవస్థాపక సభ్యులు రత్నం జయరాం ఈవో వెంకటసుబ్బయ్యలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సామూహిక లక్ష కుంకుమార్చన లో పాల్గొన్న భక్తులు 600 రూపాయలు చెల్లించి గోత్రనామాలు నమోదు చేసుకోవాల్సిందిగా వారు తెలియజేశారు. మరిన్ని వివరాలకు దేవస్థానం కార్యాలయం నందు సంప్రదించాలని వారు తెలిపారు.

## తల్లికి వందనం పథకంతో మంత్రి లోకేష్‌కి కృతజ్ఞతలు

### - టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు శివకుమార్



**కావలి, మేజన్‌న్యూస్ :** కావలి పట్టణంలో గురువారం టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు దార్ల. శివ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చి సుమారు వంద రోజులు కూడా పూర్తి కాకుండానే ప్రతిపక్ష వైఎస్ఆర్సిపి నాయకులు టిడిపి ప్రభుత్వం పై బురద చల్లి రాజకీయ లబ్ధి పొందడం హేకరమని చర్యని, అలాగే ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీని నెరవేర్చి బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వం తీసుకుంటుందని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాధ్యత అని చెప్పడం, విద్యార్థి సంఘ నాయకులకు విద్యార్థులకు చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. తల్లికి వందనం పథకం ద్వారా ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సంవత్సరానికి 15వేల రూపాయలు ఇస్తూ ఇంటిలో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మంది పిల్లలకు తల్లికి వందనం పథకం వర్తిస్తుందని, శాసనమండలి వేదికగా ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తెలపడం చాలా సంతోషమని తెలిపారు. టిఎన్ఎస్ఎఫ్ తరఫున మంత్రి లోకేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### కష్టపడ్డ ప్రతి నాయకునికి..

## న్యాయం జరుగుతుంది..

### ▶ లీగల్ సెల్ అధ్యక్షులు ఎస్.రామారావు



**సీతారాంపురం, మేజర్‌న్యూస్ :** అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపు కోసం కష్టపడిన ప్రతి ఒక్క టీడీపీ నాయకులకు నామినేటెడ్ పోస్టుల నియామకంలో సముచిత స్థానం కల్పిస్తామని ఉదయగిరి నియోజకవర్గం తెలిపారు. గురువారం నాడు సీతారామపురం మండలం స్థానిక రాజా కాంప్లెక్స్ ఆవరణంలో తెలుగుపార్టీ నాయకులతో నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు సంధిరెడ్డి రామారావు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సందిరెడ్డి రెడ్డి రామారావు మాట్లాడుతూ.. మండలంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం పనిచేసిన ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్తకు తెలుగుదేశం పార్టీలో సముచిత న్యాయం దక్కుతుందని తెలిపారు. ప్రస్తుత శాసనసభ్యులు కాకర సురేష్‌కు గడచిన ఎన్నికల్లో ఎవరు పార్టీకి పనిచేశారో ఎవరి కష్టం గెలుపులో ఎంతుందో అన్ని తెలుసని తెలిపారు. సమయం సందర్భం వచ్చిన తర్వాత ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ నాయకులు నెలటూరి జాషువా, జిల్లా అధికారప్రతి నిధి సింగాల నాగేశ్వరరావు, నాయకులు జయరాములు, ఆచారి, పెద్ద గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య విధుల్లో రక్షణా ఉపకరణాలు ధరించేలా జాగ్రత్తలు వహించండి

▶ కమిషనర్ సూర్య తేజ



నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యాచరణలో భాగంగా నెల్లూరు నగర పాలక సంస్థలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు తప్పనిసరిగా రక్షణ ఉపకరణాలు ధరించేలా అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ సూర్యతేజ ఆదేశించారు. నగర పాలక సంస్థ ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాల అధికారులు, సచివాలయ కార్యదర్శులతో సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ముందుగా ఆయా విభాగాల అధికారులను పరిచయం చేసుకుని, వారి విధి విధానాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ డివిజనులో ఉదయం 5 గంటల 30 నిమిషాలకు కార్మికుల మస్టర్ ముగించాలని సూచించారు. పారిశుద్ధ కార్మికులకు కేటాయించిన యూనిఫామ్, గ్లౌజ్, అప్రాన్ ,చెప్పులు, అవసరమైన పనిముట్లను పని ప్రదేశాల్లో తప్పనిసరిగా వినియోగించాలా చూడాలని ఆదేశించారు. ఖాళీ స్థలాలు, ప్లాట్ల యజమానులను సంప్రదించి, వారి ప్రాంగణాలను స్వచ్ఛందంగా పరిశుభ్ర పరుచుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒక్కో ప్రాంతంలోని ఖాళీ స్థలాలను గుర్తించి గ్యాంగ్ వర్క్ ద్వారా జెసిబిల సహాయంతో పారిశుద్ధ నిర్వహణ చేపట్టాలని కమిషనర్ సూచించారు. ప్రతిష్టాత్మకమైన స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ ప్రథమ ర్యాంకు సాధించేందుకు అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది కృషి చేయాలని కమిషనర్ ఆకాంక్షించారు. బహిరంగ ప్రదేశాల్లో, వీధుల కూడళ్లలో చెత్త వేసే వారిని గుర్తించాలని, చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే వ్యర్థాలను అందించేలా వారికి అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ విభాగానికి అవసరమైన సమాచారాన్ని అందించి తోడ్పడాలని కమిషనర్ సూచించారు. నగరపాలక సంస్థ చెత్త తరలింపు వాహనాలకు సమయానుకూలంగా మరమ్మత్తులు చేయించడం, శుభ్రంగా ఉంచుకోవడం వంటి చర్యలను క్రమం తప్పకుండా చేపట్టాలని, వెహికల్ షెడ్ ను పరిశుభ్రంగా ఉంచుకునేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ సంపత్ కుమార్, ఈఈలు సంజయ్, చంద్రయ్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్. చైతన్య, వెటర్నరీ డాక్టర్. మదన్ మోహన్ రెడ్డి, జీజియాబాయి, శానిటేషన్ సూపర్వైజర్లు, శానిటేషన్ విభాగం సిబ్బంది, సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎయిడెడ్ విద్యా సంస్థల అస్తులుపై..

# కన్నేసిన వైసీపీ వాటిని నిర్వీర్యం చేసింది



- రాష్ట్రంలోనే ప్రసిద్ధి గాంచిన విఆర్ కాలేజీ లాంటివి కూడా మూతపడ్డాయి
- నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకుని, మూత పడిన ఎయిడెడ్ విద్యా సమస్థలను పునరుద్ధరించాలి
- నెల్లూరు పార్లమెంటు జిల్లా కార్యదర్శి చేజర్ల

నెల్లూరు, మేజర్‌న్యూస్ : గతంలో పేదవారికి ఉచితంగా విద్య నందించాలనే ఉద్దేశంతో అనేకమంది ఎయిడెడ్ విద్యా సమస్థలను నెలకొల్పారనీ, వీరు చేస్తున్న సేవలను గుర్తించిన గత ప్రభుత్వాలు ఈ విద్యాసంస్థలకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇస్తూ వచ్చాయనీ, దశాబ్దాల క్రితం నెలకొల్పిన ఈ విద్యా సంస్థలు యొక్క ఆస్తులు విలువ పెరగడంతో, వైసిపి నాయకులు దృష్టి ఈ సంస్థల ఆస్తులుపై పడిందని టిడిపి నెల్లూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి విమర్శించారు. ఎన్టీఆర్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వైసీపీ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. విద్యా సంస్థలను ప్రభుత్వానికి అప్పగిస్తే, ప్రభుత్వమే నిర్వహిస్తుందని,లేదంటే తక్షణమే ఎయిడ్ ను నిలిపివేస్తామని ప్రకటించిందన్నారు. అది కాదంటే యాజమాన్యాలు ఆ విద్యా సంస్థలు ను ప్రైవేటుగా తమకు తామే నిర్వహించుకోవాలని చెప్పిందన్నారు. దీన్ని విద్యార్థులు,తల్లిదండ్రులు తీవ్రంగా వ్యతిరేకించడంతోను, కోర్టు ఉత్తర్వులు మేరకు నాటి ప్రభుత్వం వెనక్కి తగ్గినప్పటికీ జరగాల్సిన నష్టం జరిగి పోయిందన్నారు.వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్రంలో 2002 ఎయిడెడ్ పాఠశాలలు ఉండగా,వైసిపి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం వలన 423 విద్యా సంస్థలు మూత పడగా, 845 విద్యా సంస్థలు గ్రాంట్ ఇన్ ఎయిడ్‌ను వదులుకొని ప్రైవేట్ విద్యా సంస్థలుగా మారి పోయాయన్నారు. రాష్ట్రంలోనే ప్రసిద్ధి గాంచిన నెల్లూరు విఆర్ కాలేజీతోపాటు నెల్లూరులో అనేక ఎయిడెడ్ విద్యా సంస్థలు మూత పడ్డాయన్నారు. నూతనంగా విద్యా, ఐటీ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా లోకేష్ ఎయిడెడ్ విద్యా సంస్థలు పై సమీక్ష చేసి నెల్లూరు విఆర్ కాలేజ్ లాంటి వాటితోపాటు అవకాశం ఉన్న అన్ని ఎయిడెడ్ విద్యా సంస్థలను పునః ప్రారంభించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# ఉపాధ్యాయుల పలు సమస్యలు పరిష్కరించాలి : యుటిఎఫ్

కావలి, మేజర్‌న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలో గల పలు సమస్యలు, జీవో నెంబర్ 117 రద్దు వంటి పలు సమస్యల పైన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు గురువారం కావలి రూరల్ మండలంలో ఉప విద్యాశాఖ అధికారి, మండల విద్యాశాఖ అధికారులకు మండల పరిషత్ అభివృద్ధి అధికారికి తాసిల్దార్ కి యుటిఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక, పాఠశాల తెరిచి రెండు నెలలు కావస్తున్నప్పటికీ ఉపాధ్యాయులకు అనేక యాప్స్ వలన విద్యార్థుల బోధన కుంటుపడుతుందని, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలకు ఇబ్బందికరంగా ఉన్న జీఓ నెంబర్ 117ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.



# చేనేత క్లస్టర్ ఏర్పాటుపై సమావేశం



అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ : ఏఎస్ పేట మండలంలోని కావలి ఎడవల్లి గ్రామంలో చేనేత క్లస్టర్ ఏర్పాటుపై గురువారం ప్రత్యేక సమావేశాన్ని చేనేత కార్మికులతో నిర్వహించారు గ్రామ సర్పంచ్ ముప్పూరి ధనమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి నెల్లూరు జిల్లా చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పి.వరప్రసాద్ డెవలప్మెంట్ ఆఫీసర్ మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కావలి యడవల్లి గ్రామంలో చేనేత క్లస్టర్ ఏర్పాటు గురించి చేనేత కార్మికులతో సమావేశం నిర్వహించి పలు విషయాలు సమస్యలపై చేనేత కార్మికులతో చర్చించి అడిగి తెలుసుకున్నారు. చేనేత కార్మికులకు ముద్ర లోన్లు, వర్క్ షెడ్లు అండ్ హెచ్ఎస్ఎస్ సామాగ్రి తదితర అంశాలపై చేనేతలకు అవగాహన కల్పించారు. ఈ మేరకు లోన్ల విషయమై గ్రామంలోని కెనరా బ్యాంక్ మేనేజర్‌తో చేనేత జౌళి శాఖ అధికారులు చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా తెలుగు యువత అధ్యక్షులు ఏలూరు మల్యాద్రి నాయుడు గ్రామ చేనేత కార్మికులు తదితరులుపాల్గొన్నారు.

# ఎన్ఏఎఫ్ రాష్ట్ర ప్రధాని కార్యదర్శిగా ప్రళయ కావేరి వేణుగోపాల్ నియామకం



కావలి, మేజర్‌న్యూస్ : గత పది సంవత్సరాల నుండి మత్స్యకారుల సంఘంలోని పేదరిక స్థాయి ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ ఉన్న ప్రళయ కావేరి వేణుగోపాల్‌ను నేషనల్ అసోసియేషన్ ఆఫ్ ఫిషర్మెన్ సభ్యునిగా నియమించారు. అనంతరం ప్రళయ కావేరి వేణుగోపాల్ మాట్లాడుతూ.. ఎన్ఏఎఫ్‌లో క్రియాశీలక సభ్యునిగా, ఎన్ఏఎఫ్‌లో గత కొంత కాలం పాటు కొన్ని పదవులు నిర్వహించి ఆంధ్రప్రదేశ్లోని మత్స్యకారుల సంఘానికి ఉన్నత సేవలు అందించాలని తెలిపారు. నా మీద నమ్మకం ఉంచి నన్ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించి మత్స్యకార నాయకులకు సందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మత్స్యకారుల అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

# ఆక్రమణలు తొలగించాలి : ఆర్డీఓ మధులత



చేజర్ల, మేజర్‌న్యూస్ : మండలంలోని పెళ్ళేరు, తూర్పుకంభంపాడు (టికే పాడు) లలో గల ఆక్రమణలను తొలగించాలని ఆర్డీఓ కే.మధులత పేర్కొన్నారు. గురువారం ఆమె ఆయా గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. టికే పాడులో గ్రామ కంఠం ఆక్రమణకు గురైందని వాటిని. తొలగించాలని ఆదేశించామన్నారు. టికే పాడులో పశువుల దిబ్బ అడ్డంగా ఉన్నదన్నారు. ర్యాంప్ రోడ్డుకు అడ్డంగా ఉన్నదని తొలగించాలన్నారు. అలాగే పెళ్ళేరు పెన్నా పోరంబోకు లో వేరుశనగ వంట వేశారని అన్నారు. ఆ ఆక్రమణలను తొలగించాలని అన్నారు. మండల అధికారులు వెంటనే వారికి నోటీసులు ఇస్తారన్నారు. పెన్నా పోరంబోకు ఆక్రమణ పొలాల గురించి విచారణ జరిపారు. ఈ కార్యక్రమంలో డిటి అశోక్ కుమార్, ఎంపిడిఓ విజయలలిత, రెవిన్యూ ఇన్స్పెక్టర్ సుమతి, సంబంధిత రెవెన్యూ, పంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కలు ఉంటేనే మానవ మనుగడ సాధ్యం

**▸ విఎస్‌యు ఉపకులపతి ఆచార్య ఎస్.విజయభాస్కర్ రావు**



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపకులపతి ఆచార్య ఎస్.విజయ భాస్కర్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ ప్రస్తుతం నెలకొని ఉన్న ప్రతికూల పర్యావరణ పరిస్థితులలో పెద్ద ఎత్తున మొక్కల నాటడం మరియు సంరక్షించడం ఎంతో అవశ్యకత ఉందన్నారు. ప్రాణవాయువు ను ఇచ్చే పచ్చని మొక్కలు లేకపోతే రానున్న రోజులలో మానవ మనుగడ కూడా కష్టమవుతుందన్నారు. గ్లోబల్ వార్మింగ్ నియంత్రించకపోతే జీవరాసులు, జలరాసులు, పక్షుల మనుగడకు పెను ప్రమాదం వాటిల్లుతుందన్నారు. ప్రతి ఎన్ ఎస్ ఎస్ వాలంటీరు విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లా వాసులు కూడా మొక్కలు నాటటానికి ఇదే అనుకూల సమయం అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తను మరియు ప్రోగ్రామ్ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ కే.సునీత, విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్ విజయ, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ ఆర్. మధుమతి, ఆచార్య జి. విజయ ఆనంద్ కుమార్ బాబు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఉదయ శంకర్ అల్లం, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కే.విద్యా ప్రభాకర్, నెహ్రూ యువ కేంద్ర డిస్టిక్ యూత్ ఆఫీసర్ డాక్టర్ ఏ.మహేందర్ రెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ డాక్టర్ జి.సుజయ్ కుమార్, డా. ఎస్ బి సాయినాథ్, డాక్టర్ బి వి సుబ్బారెడ్డి, బోధన, బోధనేతర సిబ్బంది మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల తనిఖీ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న 12 ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలోని అంగన్వాడి కేంద్రాల్లో గురువారం స్త్రీ, శిశు సంక్షేమ సాధికారిత అధికారిణి బి.హేనా సుజన్‌తోపాటు పలువురు సిడిపివోలు తనిఖీలను నిర్వహించారు. పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారం, రైస్, దాల్, ఆయిల్, మిల్క్ ఎగ్స్, బాల సంజీవిని కిట్ ను తనిఖీ చేసారు. పౌష్టికాహారం అంగన్వాడి కేంద్రాల్లో నాణ్యత ఏ విధంగా ఉంది అనేది పరిశీలించగా రేషన్ వాళ్ళు ఇచ్చే రైస్ దాల్ ఆయిల్ యొక్క నాణ్యతను గుర్తించారు. బాల సంజీవని కిట్టు యొక్క నాణ్యతను కూడా పరిశీలించి సంతృప్తి రక్తం చేశారు. అలాగే అంగన్వాడి కేంద్రాల్లో సరఫరా అయ్యే పాలు ఎగ్స్ కూడా నాణ్యతాపరంగానే ఉన్నట్లు గుర్తించారు. సిడిపి వాళ్ళు సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేయాలని పిడి ఆదేశించారు.

## బొమ్మవరం చెరువు ఆక్రమణపై ఫిర్యాదు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం బొమ్మ వరం గ్రామ చెరువు ఆక్రమణలకు గురి అవుతోందని గ్రామస్తులు సర్వేయర్‌కు గురువారం వినతిపత్రం సమర్పించారు. బొమ్మ వరంలో జరిగిన గ్రామసభలో గ్రామస్తులు సర్వేయర్ నరసింహారెడ్డికి విన్నవించారు. ఐదు ఎకరాలను చదును చేసుకుని కొందరు ఆక్రమణలకు పాల్పడుతున్నారని పరిశీలించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు కోరారు. పరిశీలించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటామని రెవిన్యూ అధికారులు తెలిపారు.

## జిల్లా పోర్టులో స్థితిగతులపై కేంద్ర మంత్రితో ఎంపీ వేమిరెడ్డి చర్చ

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా పరిధిలోని పోర్టుల స్థితిగతులపై నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్ మరియు జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌తో చర్చించారు. గురువారం ఢిల్లీలోని మంత్రి ఛాంబర్‌కు చేరుకున్న ఎంపీ ఈ సందర్భంగా ఆయన్ను శాలువాతో సత్కరించారు. అనంతరం కేంద్ర మంత్రితో భేటీ అయి వివిధ అంశాలపై చర్చించారు. జిల్లాలో ఉన్న పోర్టులు, వాటి స్థితిగతులు, చేయాల్సిన అభివృద్ధిపై మాట్లాడారు.



## నేడు సాఫ్ట్ బాల్ జిల్లా జట్ల ఎంపికలు

**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెల్లూరు నగరం ఏసి సుబ్బారెడ్డి స్టేడియం నందు జిల్లా జూనియర్ జట్ల ఎంపికలు శుక్రవారం నిర్వహించినట్లు అసోసియేషన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ఎం.కోటారెడ్డి సిహెచ్ కామేశ్వరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు ఆసక్తి కలిగిన క్రీడాకారుడు తమ వర్జినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని ఎంపికైన వారు రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహిస్తారని వారు తెలిపారు.

## టీడీపీ నేత భౌతికకాయానికి నివాళి : సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలం తిక్కవరప్పాడు పంచాయతీ గొట్లపాళెంకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు మందల శ్రీహరి ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంపై సర్వేపల్లి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన గురువారం శ్రీహరి భౌతికకాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన శ్రీహరి హఠాత్తున ప్రాణాలు కోల్పోవడంపై విచారమని, శ్రీహరి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానన్న సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు.

## విడవలూరులో గ్రామసభ



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన విడవలూరు లోని సచివాలయం వద్ద గురువారం జలజీవన్ మిషన్ ప్రత్యేక గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిన ఈ పథకం ద్వారా పంచాయతీలోని ప్రతి ఇంటికి కొళాయిని ఏర్పాటు చేసి రక్షిత మంచినీటిని అందించడమే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందన్నారు. ఇందు కోసంగా ఇప్పటికే అవగాహన సదస్సులను నిర్వహించి కుళాయి ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా ఈ గ్రామ సభల ద్వారా ఆయా గ్రామాలలో నెలకొన్న ప్రజా సమస్యలను గుర్తించి వాటిని స్థానిక ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రవీణ్ కుమార్ టిడిపి నాయకులు మాతూరు శ్రీనివాసులరెడ్డి, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, చెమకుల చైతన్య, చెమకుల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈఏపీసెట్ తుది కౌన్సిలింగ్

**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** ఏపీఈఏపీ సెట్-2024 తుది కౌన్సిలింగ్ 27వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు కౌన్సిలింగ్ అడ్మిన్ డి శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు ఇంటర్ సిబిఎస్సి. ఐసిఎస్ఇ .ఓపెన్ స్కూల్లోని ఓసి కి 44.5 శాతం బీసీ ఎస్సీ ఎస్టీలకు 39.5శాతం కంటే ఎక్కువ ఉన్నవారికి అర్హత ఉంటుందన్నారు ఈనెల 24వ తేదీ నుంచి 28వ తేదీ వరకు ఆప్షన్ల ప్రక్రియకు అవకాశం ఉందన్నారు 27న క్రీస్తు చేసిన ఆప్షన్లో మార్చుకునే అవకాశం ఉందన్నారు తొలి కౌన్సిలింగ్లో కళాశాలలో సీటు పొంది నచ్చని విద్యార్థులు ఈ తుది కౌన్సిలింగ్లో ఆప్షన్ను నమోదు చేసుకోవచ్చని సర్టిఫికెట్లను పరిశీలించిన తర్వాత సేటు రాని వారు ఈ ఆప్షన్ను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.